పత్రికా ప్రకటన

తేది.26.06.2018.

# భారీ మొత్తంలో దొరికిన సెల్ ఫోన్‌లను అమ్ముతున్న ముగ్గురు నిందితులు అరెస్ట్

***వారి వద్దనుండి సుమారు రూ. 10 లక్షలు విలువ చేసే సెల్‌ఫోన్‌లు స్వాధీనం***

నగర పోలీస్ కమీషనర్ శ్రీ డి.గౌతం సవాంగ్ ఐపిఎస్ గారి ఆదేశాలపై విజయవాడ నగరంలో వివిధ నేరాల నియంత్రణ మరియు నేరస్థుల కథలికలపై పటిష్టమైన నిఘా ఏర్పాటు చేసిన సిసిఎస్ పోలీసులు ది.26.06.18న విజయవాడ వన్‌టౌన్ మాడపాటి క్లబ్ సమీపంలో ఖరీదైన సెల్‌ఫోన్‌లను తక్కువ ధరకు అమ్ముతున్న ముగ్గురు వ్యక్తులను గమనించి సిసియస్ పోలీసువారు అదుపులోకి తీసుకుని విచారించడం జరిగింది. విచారణలో నిందితులకు సెల్‌ఫోన్‌లు దొరికినట్లు వాటిని తక్కువ ధరకు అమ్ముతున్నట్లు వెల్లడి కావడంతో వారిని అరెస్ట్ చేసి, రూ.10 లక్షల విలువ చేసే సెల్‌ఫోన్‌లు స్వాధీనం చేసుకోవడం జరిగింది.

**అరెస్ట్ చేసిన నిందితుల వివరాలు :**

1) తెలంగాణా రాష్టం యాదాద్రి జిల్లా బోగారంకు చెందిన కూనూరు కబీర్ దాస్(31)

2) తెలంగాణా రాష్టం భువనగారి జిల్లా సురపల్లికి చెందిన కూనూరు శంకర్(26) ప్రస్తుతం గుణదలలో ఉంటున్నాడు.

3) గుంటూరు జిల్లా మంగళగిరికి చెందిన ముప్పుల చరణ్ కుమార్(31)

విచారణలో... పై నిందితులు ముగ్గురిలో కబీర్ దాస్, శంకర్ ఇద్దరు వరసకు అన్నదమ్ములు. గుంటూరు, మంగళగిరిలో ఉంటున్న చరణ్ కుమార్ వారికి స్నేహితుడు. వీరిలో మొదటి నిందితుడైన కబీర్ దాస్‌కు వ్యవసాయం చేస్తుండగా తనకు 112 సెల్‌ఫోన్‌లు కలిగిన బ్యాగ్ ఒకటి దొరకగా సదరు విషయాన్ని తన తన తమ్ముడికి మరియు స్నేహితుడైన చరణ్ కుమార్‌కు చెప్పగా వీరు ముగ్గురు పథకం ప్రకారం వాటిని అమ్మి వాటి ద్వారా వచ్చే సంపాదనతో విలాసవంతంగా జీవించ వచ్చు అని బావించి, ఈ రోజు వీరు ముగ్గురు అనగా ది.26.06.2018 వ తేదిన సెల్‌ఫోన్‌లను విజయవాడ తీసుకుని వచ్చి ఎవరికీ అనుమానం రాకుండా రైల్వేస్టేషన్ సమీపంలోని మాడపాటి క్లబ్ సమీపంలో దొరికినటు వంటి ఖరీదైన సెల్ ఫోన్‌లను తక్కువ దరకు అమ్ముతుండగా పోలీస్ వారికి వచ్చిన పక్కా సమాచారం మేరకు వారిని అరెస్ట్ చేసి వారి వద్ద నుండి రూ.10 లక్షల విలువ చేసే వివిద కంపినీలకు చెందిన 112 సెల్ ఫోన్‌లను స్వాధీనం చేసుకోవడం జరిగింది.

ఈ క్రమంలో దొరికినటువంటి సెల్‌ఫోన్‌లను దొంగిలించినటువంటి అసలు నిందితుల గురించి విజయవాడ సిసియస్ పోలీసు వారు విచారణ చేపట్టి నిందితులను త్వరలో పటుకోవడం జరుగుతుంది. అదేవిదంగా సెల్‌ఫోన్‌లు పోగొట్టుకున్న వ్యక్తులను గుర్తించి వారికి సెల్‌ఫోన్‌లను అందచేయడం జరుగుతుంది.

**స్వాధీనం చేసుకున్న సెల్‌ఫోన్ వివరాలు:**

1) శాంసంగ్ సెల్‌ఫోన్‌లు-29

2) యమ్.ఐ సెల్‌ఫోన్‌లు-27

3) ఒప్పో సెల్‌ఫోన్‌లు-17

4) వీఓ సెల్‌ఫోన్‌లు-14

5) మోటొరాలా సెల్‌ఫోన్‌లు-10

6) లెనేఓ సెల్‌ఫోన్‌లు-4

7) జియోనీ సెల్‌ఫోన్‌లు-3

8) లేటివి సెల్‌ఫోన్‌లు-3

9) టెక్నో సెల్‌ఫోన్-1

10) ఎల్.జి సెల్‌ఫోన్-1

11) ఏసర్ సెల్‌ఫోన్-1

12) ఇన్ పోకస్ సెల్‌ఫోన్-1,

**మొత్తం-112 సెల్‌ఫోన్‌లు వాటి విలువ సుమారు రూ.10 లక్షలు.**

--xx--